సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం ; 26 ; సెప్టెంబర్ ; 2023



సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల (సోమశిల): సోమశిల జలాశయంలో సోమవారం సాయంత్రానికి 23.586 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 10,897 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.60,890
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,486
3 శాతం జీఎస్టీతో..	రూ.5,651
నవర (8 గ్రా)	రూ.45,208

వాతావరణం

గరిష్టం/కనిష్టం
38.1 /28.0

సోమవారం గాలిలో తేమ 58 శాతం ఉంది. ఉష్ణోగ్రతలు పెరిగాయి. మంగళవారం కూడా ఎండతీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

భక్తిశ్రద్ధలతో తహలీల్ ఫాతేహా

• ముగిసిన దొరసానమ్మ గంధ మహోత్సవం



జపమాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాలో జరుగుతున్న దొరసానమ్మ గంధ మహోత్సవం సోమవారం ముగిసింది. చివరి రోజు సోమవారం తహలీల్ ఫాతేహా (జపమాల ప్రదర్శన)ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జపమాలను మహల్ నుంచి దర్గా ఈఓ హుస్సేన్ తలపై ఉంచుకుని దర్గా వద్దకు ప్రదర్శనగా బయలుదేరారు. అక్కడ తహలీల్ నిర్వహిస్తూ జపమాలను భక్తులకు చూపారు. అనంతరం దర్గాలో సమాధులకు గంధం లేపనం చేసి భక్తులకు పంచిపెట్టారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవేకి భూసేకరణపై సమావేశం



రైతులతో మాట్లాడుతున్న ట్రెయినీ కలెక్టర్ సంజనా సిన్హా

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): నెల్లూరు–వైఎస్సార్ జిల్లాల సరిహద్దు గ్రామమైన కదిరినాయుడుపల్లి నుంచి కృష్ణపట్నం పోర్టు వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ కోసం మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి, చుంచులూరు సచివాలయాల్లో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. పడమటినాయుడుపల్లిలో 52 మంది, చుంచులూరు రెవెన్యూ పరిధిలో 68 మంది రైతుల పొలాల మీదుగా హైవే నిర్మాణం జరగనున్నట్లు గుర్తించామని ట్రెయినీ కలెక్టర్, మర్రిపాడు తహసీల్దార్ సంజనా సిన్హా తెలిపారు. ప్రస్తుతం రైతుల వద్ద అంగీకార పత్రాలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం సేకరించే భూములకు సంబంధించి పరిహారం చెల్లింపుపై తదుపరి సమావేశంలో నిర్ణయిస్తామని పేర్కొన్నారు.

రాష్ట్రపతి అవార్డుకు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ ఎంపిక



ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ సాత్విక

వెంకటాచలం: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ పెళ్లకూరు సాత్విక రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయ్యారు. 2021 సంవత్సరం నుంచి వీఎస్‌యూలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్‌గా అనేక సేవా కార్యక్రమాల్లో ఆమె చురుగ్గా పాల్గొంటున్నారు. రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన సాత్వికను వీఎస్‌యూ వైస్ చాన్సలర్ జీఎం సుందరవల్లి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు అభినందించారు.

ఇంజినీరింగ్ జోష్



ముగిసిన రెండో విడత ఏపీ ఈఏపీ కౌన్సెలింగ్

• 67.05 శాతం సీట్లు భర్తీ
• కంప్యూటర్ సైన్స్‌కే మొగ్గు
• కళాశాల ఫీజు మొత్తం ప్రభుత్వమే చెల్లింపు
• ప్రతి ఏటా రూ.20 వేలు వసతి దీవెన



నెల్లూరు (టౌన్): ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీ అయా యాజమాన్యాల్లో జోష్ పెంచింది. ఏపీ ఈఏపీ రెండో విడత కౌన్సెలింగ్ ముగిసిన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఆయా ఇంజినీరింగ్ కళాశాలల్లో 67.05 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఇంజినీరింగ్ విద్యకు సంబంధించి విద్యార్థి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వమే కళాశాల ఫీజు మొత్తాన్ని చెల్లిస్తుండడంతో విద్యార్థులు ఈ కోర్సులో చేరేందుకు మొగ్గుచూపుతున్నారు. పైగా ప్రతి ఏటా జగనన్న వసతిదీవెన పేరుతో రూ.20 వేలు విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంది. గత టీడీపీ ప్రభుత్వం విద్యార్థులకు కేవలం రూ.35 వేలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకునేది. మిగిలిన ఫీజును విద్యార్థే చెల్లించాల్సిన పరిస్థితి ఉండేది.

కళాశాలల్లో 7,899 సీట్లు

జిల్లావ్యాప్తంగా మొత్తం 17 ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా అయా బ్రాంచ్‌లకు సంబంధించి 7,899 సీట్లు ఉన్నాయి. రెండు విడతల కౌన్సెలింగ్‌లలో 5,297 సీట్లు భర్తీ అయ్యాయి. జిల్లాలోని మెజారిటీ కళాశాలల యాజమాన్యాలు డిమాండ్ లేని బ్రాంచ్‌ల సీట్లు తగ్గించుకుని కంప్యూటర్ సైన్స్ కోర్సుకు రిలేటెడ్‌గా ఉన్న కోర్సులను నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్‌కు డిమాండ్ ఉండడంతో ఆ కోర్సులో సీట్లు నిండినా రిలేటెడ్ బ్రాంచ్‌లలో చేరేందుకు విద్యార్థులు మొగ్గుచూపారు.

ఫీజు మొత్తం ప్రభుత్వమే చెల్లింపు

ఇప్పటికే ఇంజినీరింగ్ కళాశాలల్లో తరగతులు ప్రారంభమయ్యాయి. ఇంజినీరింగ్ కళాశాలలో మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, ల్యాబ్, లైబ్రరీ తదితర సౌకర్యాలను పరిగణనలోకి తీసుకుని ఒక్కో కళాశాలకు ఒక్కో రకంగా ఫీజును నిర్ణయించారు. ఈ ఏడాది నుంచి ఒక్కో కళాశాలకు రూ.42 వేల నుంచి రూ.77 వేలుగా ఫీజును నిర్ణయించారు. విద్యార్థి ఒక్క రూపాయి చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఈ మొత్తాన్ని చెల్లించనుంది. దీంతో పాటు వసతిదీవెన కింద ప్రతి ఏటా ఒక్కో విద్యార్థికి రూ.20 వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ నేపథ్యంలో తమ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు కృతజ్ఞతలు చెబుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇంజినీరింగ్‌కు ఉపాధి అవకాశాలు మెండు



ఇంజినీరింగ్ విద్యలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. కేవలం కంప్యూటర్ సైన్స్ విభాగంలోనే కాకుండా అన్ని కోర్సుల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా సృజనాత్మకత, ఆలోచన విధానం, ఆచరణాత్మక ఊహాశక్తి, నిర్మాణాత్మక విజ్ఞానం, ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమ తదితర లక్షణాలను విద్యార్థులు పెంపొందించుకోవాలి. అప్పుడే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

– సందీప్‌కుమార్, ప్రిన్సిపల్, గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల

కంప్యూటర్ సైన్స్‌లో 1,819 సీట్లు భర్తీ

జిల్లాలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో మొత్తం 2,196 కంప్యూటర్ సైన్స్ సీట్లు ఉండగా రెండో విడత కౌన్సెలింగ్ ముగిసిన తరువాత 1,819 మంది విద్యార్థులు ఈ కోర్సులో చేరారు. ఆ తరువాత సీఎస్ఎం కోర్సుకు సంబంధించి 336 సీట్లు ఉండగా అన్ని సీట్లు భర్తీ అయ్యాయి. సీఎస్‌డీ/ఏఐఎం/ఏఐఎంఎల్ కోర్సుల్లో 498 సీట్లకు 402 సీట్లు భర్తీ అయ్యాయి. అలాగే సీసీ/ఏఐడీ కోర్సుకు సంబంధించి 360 సీట్లకు గాను 308 సీట్లు, సీఎస్సీ కోర్సులో 96 సీట్లకు 56 సీట్లు, ఈసీఈ కోర్సులో 2,055 సీట్లకు 1,379 సీట్లు, ఈసీఏ కోర్సులో 96 సీట్లకు 70 సీట్లు, ఈఈఈ కోర్సులో 621 సీట్లకు 145 సీట్లు, ఈవీటీ కోర్సులో 144 సీట్లకు 135 సీట్లు, మెకానికల్ కోర్సులో 417 సీట్లకు 61 సీట్లు, ఏఐ/సీఏఐ కోర్సులో 384 సీట్లకు 342 సీట్లు, ఐఎన్‌ఎఫ్/డీఎస్/సీఎస్ఓ/ఐఓటీ కోర్సులకు సంబంధించి 306కు 196 సీట్లు, సివిల్ కోర్సుకు సంబంధించి 390 సీట్లకు 45 సీట్లు భర్తీ అయ్యాయి.

నాద శరీరుడు ఎస్పీ బాలు



మాట్లాడుతున్న ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు, వేదికపై కొమ్మినేని తదితరులు

• గానగంధర్వుడి స్వరమాధుర్యాన్ని కీర్తించిన ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు
• 'బాలు' భారతదేశానికే ఆస్తి అని కొనియాడిన ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని
• ఎస్పీబీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

నెల్లూరు(బృందావనం): నాద శరీరుడు, అద్భుత ప్రతిభాశాలి అయిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తన స్వరంతో అద్భుతాలు చేసి మనందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు కొనియాడారు. నెల్లూరు నగరంలోని పురమందిరంలో సోమవారం రాత్రి గానగంధర్వుడు, పద్మభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 3వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు పలువురు ప్రముఖులు, గాయకులు ఘన నివాళులర్పించారు. సింహపురి సంస్కృతి సమాఖ్య వ్యవస్థాపక కార్యదర్శి రాంజీ, హైదరాబాద్ లిటిల్ మ్యుజీషియన్ అకాడమీ వ్యవస్థాపకుడు కొమాండూరు రామాచారి సంయుక్త ఆధ్వర్యంలో పాడుతాతీయగా టీవీ ఫేమ్ కళాకారులు 40 మంది తమ గానంతో గాన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయబాబు హాజరై మాట్లాడారు. స్వరాన్ని ఉన్నఫళంగా మార్చగల ప్రతిభ ఎస్పీ బాలుకే ఉందని, అందుకే బాలు గళాన్ని మ్యూజికల్ వాయిస్.. మేజికల్ వాయిస్.. మిమిక్ అంటారని పేర్కొన్నారు. స్వరకాయ ప్రవేశం చేసి తేనెలూరే ఎన్నో పాటలను అందించిన బాలు చిరస్మరణీయులన్నారు. తెలుగు నేపథ్య సంగీతంలో స్వర వారసులెందరినో తయారు చేసిన ఘనత బాలుదేనన్నారు. సభా ప్రారంభకులు, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు సినీ నేపథ్య గాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 40 సంవత్సరాల్లో అనేక భాషల్లో వేలాదిగా పాటలు గానం చేసి తెలుగు వారికే కాకుండా భారతదేశానికే ఆయన ఆస్తి అయ్యారని అభివర్ణించారు. 29 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురస్కారాలు అందుకున్న ఏకైక కళాకారుడు బాలు నెల్లూరుకే కాదు తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. కాగా తొలుత 40 మంది కళాకారులతో నగరంలోని ఎడ్లవారివీధిలో ఉన్న బాలసుబ్రహ్మణ్యం స్వగృహం నుంచి పురమందిరం వరకు స్వరార్చనతో తరలివచ్చారు. అలాగే రాంజీ, కొమాండూరు రామాచారి ఆధ్వర్యంలో గాయక బృందాలు ఆలపించిన గీతాలు అలరించాయి. రాంజీ పర్యవేక్షణలో బాలు పాడిన మధురగీతాలతో ఆసాంతం బాలుకు శ్రావ్యంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డి.విజయకుమార్, హైటెక్ ఫార్మా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.వి.రమణారెడ్డి, బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన ప్రముఖ రైతు మేనకూరు సీతారామిరెడ్డి, ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు ప్రాంతీయ అధ్యక్షుడు నలుబోలు బలరామయ్యానాయుడు, ఏపీబీజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సింసం' ఎస్పీ బాలు పురస్కారాలతో సత్కారం

ఈ సందర్భంగా 'సింసం' వ్యవస్థాపక కార్యదర్శి రాంజీ ఆధ్వర్యంలో అభినవ ఘంటసాల పాటూరు శ్రీనివాసులు, బీఆర్‌ఆర్ చానల్స్ అధినేత బెల్లంకొండ రమేష్ రాజ్‌కుమార్, వినోద్ ఫౌండేషన్ నిర్వాహకుడు మన పాటి చక్రవర్తి తదితరులను 'సింసం' ఎస్పీ బాలు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు.

పోలీస్ స్పందనకు 112 ఫిర్యాదులు



సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు(క్రైమ్): నెల్లూరులోని ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. 112 మంది తమ సమస్యలను ఫిర్యాదుల రూపంలో ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డికి అందజేశారు. ప్రధానంగా సైబర్ నేరాలు, భూ, ఆస్తి వివాదాలు, అత్తింటి వేధింపులు, ప్రేమ పేరిట మోసం తదితరాలపై ఫిర్యాదులు అందాయి. వాటిని పరిశీలించిన ఎస్పీ చట్టపరిధిలోని సమస్యలు పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.

నేరాలను కట్టడి చేయండి

• గుంతకల్ రైల్వే ఎస్పీ చౌడేశ్వరి



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న రైల్వే ఎస్పీ చౌడేశ్వరి

నెల్లూరు(క్రైమ్): నేరాల కట్టడే లక్ష్యంగా సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని గుంతకల్ రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి సూచించారు. సోమవారం నగరంలోని రైల్వే డీఎస్పీ కార్యాలయంలో నెల్లూరు రైల్వే సబ్‌డివిజన్ పోలీసు అధికారులతో ఆమె నేర సమీక్ష సమా వేశం నిర్వహించారు. తెట్టు దోపిడీ కేసులో పురోగతి, సబ్‌డివిజన్ పరిధిలోని పలు కేసుల దర్యాప్తు, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూ వారెంట్లు తదితరాలపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత నిమిత్తం నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి పటిష్ట నిఘా చర్యలు చేపట్టాలని తెలిపారు. సివిల్, ఆర్పీఎఫ్ పోలీసుల సహకారంతో రైళ్లలో నిరంతర తనిఖీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో నెల్లూరు రైల్వే డీఎస్పీ పి.మల్లికార్జునరావు, నెల్లూరు, ఒంగోలు రైల్వే సీఐలు ఎ.భుజంగరావు, ఎస్.శ్రీకాంత్‌బాబు, ఎస్సైలు పాల్గొన్నారు.

సీఎం ఆశయ సాధనకు నిరంతర కృషి



కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

• అందరి సహకారంతో జిల్లా అభివృద్ధి
• జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు(పొగతోట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండదండలతో జెడ్పీ చైర్‌పర్సన్‌గా పదవి చేపట్టిన తాను సీఎం ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తానని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. ఆమె జెడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తయి మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సన్మానసభ ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఉద్యోగులు, జెడ్పీ సీఈఓ చిరంజీవి ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ముందుగా పూర్ణకుంభంతో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి – ఆనం అరుణమ్మ దంపతులకు వేదపండితులు స్వాగతం పలికారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా ప్రజలకు సేవ చేసే సదవకాశం తనకు లభించిందన్నారు. నాడు–నేడు పనుల ద్వారా జెడ్పీ పాఠశాలల్లో కార్పొరేట్‌ను తలదన్నేలా విద్యార్థులకు సౌకర్యాలు కల్పించామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.19.80 కోట్లతో పనులను నిర్వహించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరికీ అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. జిల్లాలో అన్ని మండలాలకు నిధులను పంపిణీ చేస్తూ అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి అంగన్‌వాడీ, మహిళా శిశు సంక్షేమ ప్రాంగణాల్లోని అదనపు గదుల నిర్మాణానికి రూ.8.34 కోట్ల నిధులను మంజూరు చేశామని తెలిపారు. సిబ్బంది శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రజా సేవలో రెండేళ్ల పాలన సంతృప్తినిచ్చిందని, ఇదే స్ఫూర్తితో రానున్న మూడేళ్లలో సుపరిపాలన అందిస్తామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 46 మంది జెడ్పీటీసీ సభ్యులకు గౌరవం పెరిగేలా, గుర్తింపు లభించేలా జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పాలన అందిస్తున్నారని తెలిపారు. జిల్లా పరిషత్ ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా నిబంధనల ప్రకారం నిర్వహించిన మొట్టమొదటి జిల్లా మన జిల్లానే అని గుర్తుచేశారు. దీనికి ఉద్యోగులు, అధికారుల సహాయ సహకారాలే కారణమని తెలిపారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులకే అధిక ప్రాధాన్యం ఇచ్చేలా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేలతో చర్చించి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఒకే ప్రణాళిక ప్రకారం జెడ్పీటీసీ భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జెడ్పీ సీఈఓ చిరంజీవి మాట్లాడుతూ జెడ్పీ చైర్‌పర్సన్‌గా రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో ఏడాదిలోకి అడుగుపెట్టిన ఆనం అరుణమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులను అధికారులు, జెడ్పీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అలాగే జెడ్పీటీసీ సభ్యులను జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులు, అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకట్రావ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యులు, జిల్లా పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

98 డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం ఉద్యోగాలిచ్చింది

• ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



నెల్లూరు(టౌన్): 25 ఏళ్లుగా పోరాటం చేస్తున్న 98 డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం ఉద్యోగాలిచ్చి వారి జీవితంలో వెలుగులు నింపినట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన శాసనమండలి సమావేశాల్లో మాట్లాడారు. మిగిలిన అభ్యర్థులకు వీలైనంత త్వరగా ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 98 డీఎస్సీలో అర్హత సాధించిన 4,070 మందికి ఉద్యోగాలిచ్చి మినిమమ్ టైమ్ స్కేలు వర్తింపజేయడం అభినందనీయమన్నారు.

పదో తరగతి విద్యార్థి అదృశ్యం



వెంకటాచలం: మండలంలోని కురిచెర్లపాడు గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి క్షద్రిక్ (15) అదృశ్యంపై వెంకటాచలం పోలీసులు ఆదివారం రాత్రి కేసు నమోదు చేశారు. సోమవారం వివరాలు వెల్లడించారు. ఎస్.శీనయ్య కుమారుడు క్షద్రిక్ కసుమూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్నాడు. ఈనెల 21వ తేదీన పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు క్షద్రిక్ కోసం బంధువుల వద్ద, చుట్టుపక్కల గ్రామాల్లో విచారించారు. ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు శీనయ్య ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే సీఐ బాధ్యతల స్వీకరణ



భుజంగరావు

నెల్లూరు(క్రైమ్): నెల్లూరు రైల్వే సీఐగా కె.భుజంగరావు సోమవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి, రైల్వే డీఎస్పీ పి.మల్లికార్జునరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నెల్లూరు రైల్వే సీఐగా పనిచేస్తున్న కె.శ్రీనివాసాచారి మాతృశాఖకు బదిలీ అవడంతో ఆయన స్థానంలో భుజంగరావును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ నేర నియంత్రణకు కృషి చేస్తామన్నారు.

హత్య చేసి.. కాలువలో పడేసి..

నెల్లూరు రూరల్: ఓ వ్యక్తిని హత్య చేసి కాలువలో పడేసిన ఘటన నెల్లూరు రూరల్ పరిధిలో జరిగింది. నారాయణరెడ్డిపేట పరిధిలోని రామకృష్ణ లేఅవుట్ సమీపంలో జాఫర్ సాహెబ్ కాలువ ఒడ్డున కుళ్లిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న మృతదేహాన్ని స్థానికులు సోమవారం గుర్తించి వీఆర్వో పెంచలయ్యకు సమాచారం అందించారు. ఆయన వెళ్లి పరిశీలించి రూరల్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. వారు ఘటనా స్థలాన్ని చూశారు. మృతుడి వయసు సుమారు 30 సంవత్సరాలు ఉండొచ్చని భావిస్తున్నారు. బ్లూ కలర్ టీ షర్ట్, బ్లాక్ కలర్ షార్ట్ ధరించి ఉన్నాడు. 15 రోజుల క్రితం రెండు చేతులు కట్టేసి హత్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. చనిపోయిన తర్వాత మృతదేహాన్ని కాలువలో పడేశారని చెబుతున్నారు. అస్తిపంజరం వలే ఆనవాళ్లు లభించాయి. హత్య కేసుగా నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	: 112
లేయర్ (లైవ్)	: 115
బ్రాయిలర్ చికెన్	: 200
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 220
లేయర్ చికెన్	: 195

సాక్షి Smart Economic Display Advertisement Feature SED

మోడరన్ 'ఐ' హాస్పిటల్ & లేసర్స్ సెంటర్
డా॥ పి.ఎల్. రావు వీధి (వెంకటరమణ హోటల్ ప్రక్కసందు) పొగతోట, నెల్లూరు
30-09-2023 01-10-2023 తేదీలలో (శని, ఆదివారంలలో)
లేజర్ క్యాటరాక్ట్ సర్జరీలు (శుక్లము ఆపరేషన్లు) మరియు లాసిక్ లేజర్లు
డా॥ జగదీష్ కుమార్ రెడ్డి (J.K.రెడ్డి) గారిచే
M.S., F.A.C.S (Madurai), F.C.R.S (Germany)
నిర్వహించబడును.
ముందుగా అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి 94942 92957

ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా..

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోంది. ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టింది. తాజాగా జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించిన సర్వే ముమ్మరంగా జరుగుతోంది. వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేస్తున్నారు. నెల్లూరు మూలాపేట 36/2 వార్డు సచివాలయ పరిధిలో పరీక్షలు చేస్తుండగా తీసిన చిత్రాలు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు





బీపీ పరీక్షిస్తూ..



షుగర్ టెస్ట్ చేస్తున్న సిబ్బంది

తెలుగులోనే ఉత్తర, ప్రత్యుత్తరాలు

• రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు



మాట్లాడుతున్న విజయబాబు, చిత్రంలో జేసీ కూర్మనాథ్, డీఆర్వో వెంకటనారాయణమ్మ

నెల్లూరు(దర్గామిట్ట): ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తర, ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని రాష్ట్ర అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పి.విజయబాబు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ శాఖల్లో అధికార భాషగా తెలుగు అమలు తీరుపై కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విజయబాబు, జేసీ కూర్మనాథ్ కలిసి సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తెలుగు భాషకు అత్యంత ప్రాధాన్యమిస్తూ సంపూర్ణంగా అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులందరూ మాతృభాషకు ప్రాధాన్యమిస్తూ సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఉత్తర, ప్రత్యుత్తరాలు చేయాలన్నారు. కంప్యూటరీకరణ నేపథ్యంలో కొన్ని ఇబ్బందులున్నా వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నగరంలో అనేక వాణిజ్య భవనాల బోర్డులపై పేర్లు ఇంగ్లిష్‌లో ఉండడాన్ని గమనించానన్నారు. తొలుత తెలుగులో ఆ తర్వాత ఇంగ్లిష్‌లో పేర్లు ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, రాష్ట్ర అధికార భాషా సంఘం సభ్యులు డాక్టర్ డి.మస్తానమ్మ, డి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ సదస్సులు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భాషా సదస్సులు, రచయితలను ప్రోత్సహించడం, శోభాయాత్రలు వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, త్వరలో నెల్లూరులో దక్షిణాంధ్ర భాషా ప్రాంతీయ సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు విజయబాబు తెలిపారు. సోమవారం నెల్లూరులోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన సాహిత్యాభిలాషులతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాచీన సాహిత్యం, తిక్కన కవితా ప్రాశస్త్యం, ఆధునిక సాహిత్యం వంటి అంశాలపై సదస్సులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.శివకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, రిటైర్డ్ ప్రొఫెసర్ బి.రాజేంద్ర సింగ్, డాక్టర్ టి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత జేసీ కూర్మనాథ్, డీఈఓ గంగా భవానీ విజయ్‌బాబును కలిశారు.

ఢిల్లీకి ఎందుకు వెళ్లాడో చెప్పాలి

రాష్ట్రాన్ని దద్దరిల్లేలా చేస్తానని, అట్టుడికిస్తానని, తన వద్ద రెడ్‌బుక్ ఉందని, అంతు చూస్తానని నారా లోకేశ్ వీరంగం చేశాడని విజయబాబు అన్నారు. అలాంటి వ్యక్తి తండ్రి జైల్లో ఉంటే ఢిల్లీకి ఎందుకు వెళ్లాడో చెప్పాలన్నారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆయన సాక్షితో మాట్లాడారు. ఢిల్లీ నుంచి పరార్ అవడానికి లోకేశ్ దారులు వెతుకుతున్నాడన్నారు. చంద్రబాబు నిజాయితీపరుడైతే న్యాయవ్యవస్థ ద్వారా తేల్చుకుని బయటకు రావాలన్నారు. బాబు పాలనలో జరిగిన కుంభకోణాల పుట్ట పగిలిందన్నారు. ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయన్నారు.

అర్జీలు పునరావృతం కాకూడదు

• జేసీ కూర్మనాథ్



సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

నెల్లూరు(దర్గామిట్ట): 'ప్రజల నుంచి అర్జీలు పునరావృతం కాకుండా చూడాలి. వినతులకు సంతృప్తికర స్థాయిలో సకాలంలో పరిష్కారం చూపాలి.' అని జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ ఆదేశించారు. నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జేసీ, డీఆర్వో వెంకటనారాయణమ్మ, తెలుగుగంగ ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ చిన్న ఓబులేసు నిర్వహించారు. వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కొన్ని ప్రభుత్వ శాఖల్లో వచ్చిన అర్జీలే మళ్లీ వస్తున్నాయని, అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెండో డివిజన్ పరిధిలో దళితులకు సంబంధించిన శ్మశానాన్ని ఆక్రమించుకున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పడిగినేటి రామ్మోహన్‌యాదవ్ విన్నవించారు. ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా చైర్మన్ ఎ.సురేంద్రరెడ్డి, సెక్రటరీ జనరల్ చిట్టేటి రమేష్ తదితరులు చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలపై జేసీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్, డీపీఓ సుస్మితారెడ్డి, హౌసింగ్ పీడీ నాగరాజు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ క్యాడర్‌లో ఆందోళన

• పవన్ కళ్యాణ్ అమాయకులను రెచ్చగొడుతున్నారు
• రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు



మాట్లాడుతున్న విజయబాబు, కొమ్మినేని

నెల్లూరు (దర్గామిట్ట): రాష్ట్రంలో టీడీపీ క్యాడర్‌లో ఆందోళన నెలకొందని రాష్ట్ర అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పి.విజయబాబు అన్నారు. సోమవారం నెల్లూరు నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కుంభకోణాల్లో ఇరుక్కున్న చంద్రబాబు కోసం రూ.కోట్లు ఖర్చుపెట్టి ఢిల్లీ నుంచి న్యాయవాదిని తెచ్చుకున్నారని, కానీ జైళ్లలో మగ్గుతున్న వారి కార్యకర్తలను మాత్రం టీడీపీ విస్మరించిందన్నారు. పవన్ కళ్యాణ్ అమాయకులైన ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. విలువలు భ్రష్టుపడితే సమాజానికే ప్రమాదమని కరమన్నారు. పట్టాభి అనే వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ఇష్టానుసారం మాట్లాడితే మీడియా సంస్థలు పనికట్టుకుని చూపించడం వ్యవస్థను భ్రష్టుపట్టించడమే అన్నారు.

ఎల్లో మీడియా రాతలు సిగ్గుచేటు

సాక్షాత్తు సీఐడీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబును నిందితుడిగా చేర్చినా ఎల్లో మీడియా దిగజారుడు రాతలు రాయడం, ప్రసారాలు చేయడం సిగ్గుచేటని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని అన్నారు. ప్రజలను మోసం చేయాలని, మభ్యపెట్టాలని వారు ప్రయత్నిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో హింసకు తావులేదన్నారు. సుప్రసిద్ధులైన జర్నలిస్టుల జీవిత చరిత్రలను పుస్తక రూపంలో ప్రచురించి నవంబర్ నెలలో ఆవిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

చెస్ పోటీలు నిర్వహించడం అభినందనీయం



చెస్ పోటీల విజేతలతో అతిథులు

• బెంగాల్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి అతున్ లహిరి
• విజేతగా మాస్టర్ రవితేజ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): చెస్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వైవీ రమణారెడ్డి స్మారక ద్వితీయ ఆలిండియా ఓపెన్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఇంటర్నేషనల్ చెస్ మాస్టర్, బెంగాల్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి అతున్ లహిరి అన్నారు. నెల్లూరులోని కేపీఆర్ కల్యాణ మండపంలో సోమవారం జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ అగ్రశ్రేణి క్రీడాకారులకు జిల్లాను వేదికగా మార్చి రూ.లక్షల ప్రోత్సాహక బహుమతులతోపాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పించడం శుభపరిణామమన్నారు. ఈ పోటీలకు స్పాన్సర్‌గా వ్యవహరించిన వైవీ రమణరెడ్డి ట్రాన్స్‌పోర్టు అధినేత సుధాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రమణరెడ్డి సతీమణి సీతారామమ్మ, సుధాకర్‌రెడ్డి – అనూషారెడ్డి దంపతులను క్రీడాకారులు, తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.సుమన్, టోర్నీ నిర్వాహకులు వెంకటేష్, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాది శ్రీహరి, నర్రా విజయ్ కుమార్, టోర్నీ ఆర్బిటర్స్ గోపీనాథ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

ఏడు రౌండ్లు జరిగిన ఆలిండియా ఓపెన్ చెస్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఇంటర్నేషనల్ చెస్ మాస్టర్ రవితేజ గెలుపొందారు. ద్వితీయ స్థానంలో ఫిడే మాస్టర్ (ఎఫ్‌ఎం టైటిల్ హోల్డర్), ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) ఉద్యోగి సయ్యద్ అన్వర్ షాజులీ, తృతీయ స్థానంలో తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన క్యాడెట్ మాస్టర్ షేక్ సమీర్ ఆర్ష్ నిలిచారు. అనంతరం లక్కీ డ్రాలో నగరానికి చెందిన కె.హరీష్ కుమార్, ప్రతిభ చూపిన ద్వారకానాథ్‌తోపాటు మరో నలుగురు రూ.20 వేల విలువ చేసే స్పోర్ట్స్ సైకిళ్లు గెలుపొందారు.

ఆర్మీ సెలక్షన్స్‌లో ఎస్వీ డిఫెన్స్ విజయఢంకా



ఎంపికైన వారితో చైర్మన్ డాక్టర్ శేషారెడ్డి

తిరుపతి రూరల్: గుంటూరులో ఈనెల 24వ తేదీన నిర్వహించిన ఆర్మీ సెలక్షన్స్‌లో తిరుపతి ఎస్వీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు వివిధ విభాగాల్లో విజయఢంకా మోగించినట్లు చైర్మన్ డాక్టర్ శేషారెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సోమవారం తిరుపతిలోని అకాడమీలో ఆర్మీ సెలక్షన్స్‌లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85 మంది విద్యార్థులు వివిధ విభాగాలకు ఎంపికైనట్లు వెల్లడించారు. టెక్నికల్‌లో–17, జీడీలో–66, ట్రేడ్స్‌మెన్‌గా ఇద్దరు సెలక్ట్ అయినట్లు చెప్పారు. అకాడమీలో విద్యతోపాటు డిఫెన్స్‌లో ఉద్యోగాలు సాధించేందుకు శారీరక, మానసిక, సాంకేతిక, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల్లేని విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెన్నా నదిలో మునిగి వ్యక్తి మృతి



కృష్ణ మృతదేహం

నెల్లూరు రూరల్: రూరల్ పరిధిలోని పొట్టేపాళెం సమీపంలో పెన్నా నదిలో మునిగి ఓ వ్యక్తి మృతిచెందాడు. రూరల్ పోలీసులు సోమవారం వివరాలు వెల్లడించారు.. నగరంలోని వెంకటేశ్వరపురం జనార్దనరెడ్డి కాలనీకి చెందిన కమతం కృష్ణ (39) లారీ డ్రైవర్. ఆదివారం మధ్యాహ్నం అతను స్నేహితులతో కలిసి పొట్టేపాళెం వద్దకు చేరుకున్నాడు. అందరూ మద్యం తాగారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో కృష్ణ, మిగిలిన వారు పెన్నా నది వద్దకు వెళ్లారు. కృష్ణ, మరో ముగ్గురు ఈత కొట్టేందుకు నదిలో దిగారు. కాసేపటికి కృష్ణ మునిగిపోయాడు. అతను ఎంతకూ బయటకు రాకపోవడంతో తోటి స్నేహితులు వెతికారు. అయితే కనిపించకపోవడంతో కృష్ణ కుటుంబసభ్యులకు జరిగిన విషయాన్ని చెప్పారు. సోమవారం మృతదేహం నదిలో బయటపడింది. రూరల్ పోలీసులకు సమాచారం అందడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. కృష్ణకు భార్య ప్రియ, ముగ్గురు కుమారులున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి : రూ.70
సన్నవి : రూ.30
పండ్లు : రూ.8



ఓట్ల వెరిఫికేషన్ పేరుతో వెళ్లి..

• వృద్ధురాలిపై కత్తితో దాడి చేసి దోపిడీ
• దొంగకు దేహశుద్ధి

నెల్లూరు(క్రైమ్): వృద్ధురాలిపై కత్తితో దాడి చేసి చేతికున్న బంగారు గాజులను అపహరించుకెళ్తుండగా ఆమె కేకలు వేసింది. స్థానికులు నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన జీనిగలవీధిలో సోమవారం పట్టపగలు జరిగింది. పోలీసుల కథనం మేరకు.. వీరమ్మ ఒంటరిగా నివాసం ఉంటోంది. ఆమె కుమారుడు కాంతారావు పక్క వీధిలో ఉంటున్నారు. కాగా వృద్ధురాలి ఒంటిపై బంగారు ఆభరణాలు ఉండడాన్ని గుర్తించిన గుర్తుతెలియని దుండగుడు సోమవారం సాయంత్రం ఓట్ల వెరిఫికేషన్ పేరిట మొదటి అంతస్తులోని ఆమె ఇంట్లోకి ప్రవేశించాడు. ఓట్లు వెరిఫికేషన్ చేస్తున్నట్లు నటిస్తూ అకస్మాత్తుగా కత్తి బయటకు తీశాడు. నగలు ఇవ్వాలని లేదంటే చంపుతానని ఆమెను బెదిరించాడు. వీరమ్మ మొండికేయడంతో దాడి చేసి ఆమె చేతికున్న బంగారు గాజులను దోచుకున్నాడు. బాధితురాలు పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు పరారవుతున్న నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి నవాబుపేట పోలీసులకు సమాచారం అందించారు. బాధిత కుటుంబసభ్యులు వృద్ధురాలిని చికిత్స నిమిత్తం అపోలో హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. బంగారు గాజులు, కత్తిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని విచారించగా పేరు రాధాకృష్ణ అని, ఊరు ఒంగోలు అని చెప్పాడు. దోపిడీ చేయలేదని గుర్తుతెలియని వ్యక్తి అటుగా వెళ్తూ గాజులు, కత్తి తనకు ఇచ్చి వెళ్లాడని తొలుత అన్నాడు. సమాచారం నమ్మశక్యంగా లేకపోవడంతో తమదైన శైలిలో విచారించగా తనది జేమ్స్‌గార్డెన్ అని చెప్పాడు. పోలీసులు పూర్తిస్థాయిలో విచారిస్తున్నారు. పట్టపగలు దోపిడీ జరగడం ఆ ప్రాంతంలో కలకలం రేపింది. ఇన్‌స్పెక్టర్ ఎం.బాబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4614]

REAL ESTATE

PLOT FOR SALE

■పార్థసారథి లేఅవుట్‌లో ప్లాట్-17, సింధు తపోవన్‌ప్లాట్-3,గుండ్లపాళెం రోడ్డులో ప్లాట్-20, గొలగమూడి రోడ్డు, సత్యంజీ లేఅవుట్ ప్లాట్-50, వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కాలేజి ఎదురు లేఅవుట్‌లో 4 ప్లాట్లు అమ్మబడును. 98664 10052. [N-1205767]

SERVICES

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-788221]

FOR SALE

■నెల్లూరు సిటీలో రన్నింగ్‌లో ఉన్న సూపర్ మార్కెట్ అమ్మబడును లేదా పార్టనర్‌షిప్ ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. సెల్: 70826 10569. [NA-5900]

TOURS & TRAVELS

■కార్తీకపౌర్ణమి సందర్భంగా కాశీయాత్ర 22-11-2023, ద॥పూరి, కోణార్క్, భువనేశ్వర్, సాక్షిగోపాల్,అలహాబాద్, సీతామఢి, 9రోజులు టీ॥ ఒక్కింటికి 10500. STట్రావెల్స్. 9885853240 [G-7699]

WANTED

■Electric Vehicle Service Engineer. Salary : 12000-15000 / Month. Qualification : ITI / B.Tech Electrical. Job Loaction: Nellore. Contact: 9959675360. [NA-5239]

■ JOB VACANCY: TIK PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 9966164681 [T-764073]

■Wanted Teachers to Teach 1st & 2nd Mother Teachers, 3rd to 5th English & Science, 6th to 10th Biology & Study Hour Teachers & Also P.E.T. Salary Negotiable. Contact Immediately. Cell: 9440266743. [NA-2551]

■నెల్లూరు సిటీ అమెజాన్ నందు వర్క్ చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు సంప్ర: 93912 40756, 79936 91149. [NA-22729]

■మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221639]

■కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు, ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కావలెను. Sal: 14-20K వసతి + భోజనం, విజయవాడ ✆ 91608 35559, 78158 35561 [B-385]

■నెల్లూరు టౌన్ B.V.నగర్‌లో (ఫ్యామిలీకి) వంట పని, ఇంటి పని చేయుటకు లేడి వంట మనిషి కావలెను. Age: 40 సం॥ లోపు. ఆకర్షణీయమైన జీతం కలదు. 76758 54689. [N-785367]

■నెల్లూరు,పొదలకూరులోని కిసాన్‌క్రాఫ్ట్ లిమిటెడ్ కంపెనీలో పని చేయుటకు కుక్ (వంట) మాస్టర్ కావలెను. అనుభవం కనీసం 5సం॥లు. జీతం +ESI+PF సంప్రదించండి : 9494291336. [N-1231958]

■KTM బైక్ షోరూం నందు పని చేయుటకు సర్వీస్ అడ్వైజర్స్ కం కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. బయోడేటాతో సంప్ర: HDFC బ్యాంక్ ఎదురుగా వేదాయపాళెం, నెల్లూరు. [NA-1679]

■నెల్లూరుసిటీలోని ప్రముఖషాపింగ్‌మాల్స్ నందు పని చేయుటకు సెక్యూరిటి గార్డులు కావలెను. జీతం:12గం॥లు-15,000.సంప్ర:Max Security Agency.సెల్: 7730944033, 9951074148. [NA-5906]

■మా డాక్యుమెంట్ రైటర్ ఆఫీసు నందు దస్తావేజులు తయారు చేయుటకు తెలుగు, ఇంగ్లీషు టైపింగ్ చేయగల డి.టి.పి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: 9848262787. [NA-11536]

■వాటర్ ప్లాంట్ నందు పర్మినెంటుగా పని చేయుటకుడ్రైవింగ్‌వచ్చినసేల్స్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఉచిత వసతి. ఉత్సాహవంతులైన యువకులు సంప్ర: 91820 09306. [NA-22724]

■ఫెయిత్ డా॥ రమణి, BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు, ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం2వ వీధి,నెల్లూరు.92464 65433. [NA-22726]

■TATA AIA గ్రూప్ నందు పని చేయుటకు ఉద్యోగ–ఉపాధి అవకాశములు కొరకు మండలాల వారీగా (M/F) కావలెను. (పార్ట్ / ఫుల్ టైం). సంప్రదించండి : 78429 59334. [NA-5902]

■యూనివర్సిటీజెరాక్స్,గాంధీబొమ్మ వద్ద ట్రంకు రోడ్డు నందు పని చేయుటకు కంప్యూటర్, జెరాక్స్ ఆపరేటర్ కావలెను. అనుభవం అవసరం లేదు. యువతి, యువకులు. సంప్ర: 98481 54861. [NA-287]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో పని చేయుటకు యువతి / యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 95501 89885. [NA-5896]

■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ మెడికల్ షాపులో పని చేయుటకు సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్ మరియు లేడీ అకౌంటెంట్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 75698 97700. [NA-22725]

■సెక్యూర్‌సెక్యూరిటీసర్వీసెస్ నెల్లూరు నారాయణరెడ్డిపేట పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ ASOలు మరియు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కావలెను. సెల్ : 80748 01447 [NA-22727]

■ గాయత్రి గ్రూప్, VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధుల సేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15 to 22 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 62812 08600, 6281208656 [B-1068116]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా,నర్సులు, వంట చేయువారు,RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000 ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 9391753308. [HA-654]

■ MS కంపెనీ నందు పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ఫీమేల్. Qly: 10th జీతం: 16,000 18,000. ఫోన్: 8499028319, 7416297427 [HA-632]

■ నెల్లూరు శ్రీ తిరుమల ఆటో ఫైనాన్స్ నందు వర్క్ చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 15000 + పెట్రోల్ 4000/- మరియు MS-Office, XL తెలిసిన లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. జీతం: 13 వేలు. 9100960679 [G-7706]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.